



అవధానికి మెలకువ వచ్చింది. సూపర్ ఎక్స్‌ప్రెస్ దిల్‌సుక్‌నగర్‌లో ఆగివుంది. కొంతమంది దిగుతున్నారు. అవధాని పై నుంచి సూట్‌కేస్ తీసుకుని ప్రక్కన పెట్టుకుని కూర్చున్నాడు బస్సు తిరిగి బయలుదేరింది.

నగరం బద్ధకంగా చీకటి తెరల నుంచి తప్పుకుంటోంది. కాస్సేపటిలో వున్న గమ్యం అవధానికి భయం కలిగిస్తోంది. ఆతడు నిర్ణయం తీసుకునేటప్పుడు బాగానేవున్నాడు. ఈ నిద్దుర్కొనే సమయంలో పిరికితనం చోటు చేసుకుంది!

బస్సు వెయిటింగ్ స్టాండ్‌లో ఆగింది. అవధాని డిపోలోకి నడిచాడు, బస్సులు బారుగా నిలబడి వున్నాయి. ఎక్స్‌ప్రెసో కాఫీ తాగి సిగరెట్ వెలిగించాడు. బేగం బజారు ఓ ఆటోవాడు రానన్నాడు. రిక్షా ఎక్కాడు!

విమల అర్థం చేసుకుంటుందా? తనపనికి హర్షిస్తుందా? గోల చేస్తుంది. తప్పదు. తను నచ్చచెప్పాలి!

ఇదంతా ఎందుకు చేశాడు? తను తెలివి తక్కువగా ప్రవర్తించలేదు. ఒకవాడు చేసిన తప్పు సవరించుకున్నాడు.

రెండువైపులా మేడలున్న యిరుకైన వీధిలో రిక్షా ఆగింది. అవధాని సూట్‌కేస్ తీసుకుని మెట్లు ఎక్కాడు.

క్రిందవున్న నల్లా దగ్గర ఆడవాళ్ళు గోలగా వున్నారు. ఆ మేడలోవున్న ఎనిమిది కాపురాలకి అదే నల్లా! అందులో విమల వుందేమోనని చూశాడు! లేదు.

అవధాని తలుపు కొట్టాడు. నాగేశం తీశాడు. విమల వంటింటిలో నుంచే పలకరించింది, "ఎప్పుడు బయలుదేరారు?"

అవధాని త్రాడు మీది లుంగీ చుట్టుకున్నాడు.

"అన్నయ్యేడి నాన్నా?" నాగేశం అడిగాడు.

అవధాని మాట్లాడలేదు. నాగేశానికి సమాధానమిస్తే విమలకి తెలిసిపోతుంది! అతడి మనసు యింకా పిరికిగా వుంది.

"ఎనిమిదయింది! యింకా స్కూలుకి పోవేంరా?" వాడ్ని కసురుకున్నాడు.

నాగేశం పుస్తకాల సంచి తీసుకుని పరిగెత్తాడు.

అవధాని బాత్‌రూంలోకి పోయి ముఖం కడుక్కుని వచ్చాడు. విమల పీలాకి పాలు పడుతోంది.

# ఆగుదాం ఆలోచించుకుందాం



వెల్లూరి సీతారాజేశ్వరరావు

"కుంపటి దగ్గర పెట్టాను మీ కాఫీ. తీసుకోండి! రవిని తీసుకురాలేదా ?"

"అక్కడ వుంచాను" (తాగుతూ గడప మీద కూర్చున్నాడు

"ఏం?" విమల ముఖం మారిపోయింది!

చెప్పాడు.

విమలకి అర్థం అయింది. అర్థం కానట్టుంది. రెట్టించింది. అవధాని మరింత విపులంగా చెప్పాడు!

విమల కూతుర్ని మంచం మీద పడుకోబెట్టి వంటలోకి దిగింది. అవధాని మరింత సేపు అక్కడ కూర్చున్నాడు. విమల ఆ విషయం మీద ఏమీ మాట్లాడక పోవడం బాధ వేసింది.

"విమలా! కోపం వచ్చిందా ?" దగ్గరకి వచ్చాడు.

విమల మాట్లాడలేదు — "ఆఫీసుకెళతారా ? అయితే వంట తొందరగా చేస్తాను!"

"వెళ్లను.. ఇవాళ లీవు వుంది. నేను అలా చేయడం నీకు నచ్చలేదు, కదూ!" ఆమె గెడ్డాన్ని పైకెత్తాడు!

విమల అక్కడి నుంచి ఏదో పని వున్నట్టు వెళ్ళిపోయింది. కావాలనే వెళిపోయింది. భర్తతో తర్జన భర్జన చెయ్యాలనిపించలేదు. అసహ్యం నిండుగా వ్యాపించింది ఆమెలో.

మధ్యాహ్నమయింది. భోజనానికి పొడిగా పిలిచింది. అవధాని విస్తరి ముందు కూర్చున్నాడు. భార్యకేసి పరిశీలనగా చూశాడు. విమల ముఖం గంభీరంగా వుంది. అవధాని పలకరించ లేకపోయాడు!

ఈ తెరచాటు సమరం రెండు రోజులయినా ముగియలేదు. అవధానికి భార్య అలా వుండటం ఎంతో బాధగా వుంది. ఆమె పోట్లాడినా, ఖండించినా బాగుండును. అవధాని దగ్గర బోలెడు డిఫెన్సు వుంది. ఆ వాదనతో విమలనిదారికి తీసుకురావచ్చును! కాని అంత అవకాశం ఏది ? తనంతట తాను మొదలు పెట్టినా, త్రుంచి పడేస్తోంది!

"నాకెందుకు చెప్పడం ?"

"నీకేం బాధ్యత లేదా విమలా !"

సంభాషణ పొడిగించి చర్చలోకి దింపాలని అతడి తహ తహ. కాని నిశ్శబ్దం!

వారం గడిచింది. రవి దగ్గర్నుంచి ఉత్తరం కూడ వచ్చింది! "మన వాడు బెంగ పెట్టుకోలేదట విమలా ?"

విమల అప్పడాలు వత్తుతున్నది భర్త సమాచారానికి ఆసక్తి కనపరచలేదు!

"ఓ సారి వెళ్ళివస్తావా ? నాన్నని కూడ చూసినట్టు వుంటుంది."

"మీరెళ్ళి చేసుకొచ్చారు కదా అంతా!" విమల కంఠంలో అక్కసు, ఆగ్రహం, అసంతృప్తి.

అవధాని అక్కడ నిలబడలేక పోయాడు. చరచరా యింటి నుంచి బయట పడ్డాడు. ఇలు నరకంలా తోచింది. సిద్ది యంబర్ బజారు వచ్చి సిటీబస్సు ఎక్కాడు! హుస్సేన్ సాగర్ చేరుకున్నాడు పార్కులో కూర్చున్నాడు. సాయంతం, చీకటయింది. దీపాలు వెలిగినై!

తను విమలని ఒప్పించ లేడా ?

విమల అభిప్రాయం కూడా తెల్సుకోవల్సింది — ఆమె అంగీకరించదనే, తనే నిర్ణయించుకున్నాడు. తర్వాత నచ్చజెప్పవచ్చు ననుకున్నాడు, కాని ఇంత బిగిసిపోతుందనుకోలేదు!

ఇదంతా ఎలా ప్రారంభం ? ఆరంభం ...

...ఓ సాయంతం అవధాని ఆఫీసు నుంచి రాగానే తండ్రికి ఒంట్లో బాగో లేదని టెలిగ్రాం!

బట్టలు సరుకున్నాడు.


"నేను వస్తాను నాన్నా" అన్నాడు రవి.

సెలవలే కదా తీసుకెళ్ళాలని పించింది అవధానికి! విమల వద్దంది, ఆమె వుద్దేశ్యం ఖర్చని.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

డైరెక్ట్ B.A. B.Com.
పాస్ గ్యారంటీ
ఆంధ్రాయూనివర్సిటీ
B.A., B.Com.,
పరీక్షలకు ఉత్తమ
పోస్టల్ / ఓరల్ శిక్షణ
వివరములకు రు 1/- m.o. చేయండి
విజయా
ట్యుటోరియల్ కాలేజి
గూడూరు నెల్లూరు జిల్లా




## ఆగుదాం...

వరదా వస్తున్నాడు రానీ, పెద్ద కోరికలు మనం ఎలాగూ తీర్చలేం!"

పెందరాళే భోజనం చేసి రవిని తీసుకుని బస్ డిపోకి వచ్చాడు. చివరి సీట్లు దొరికాయి.

నాలుగున్నరకి పాలెం మొగలో దింపింది బస్సు. అక్కడ రిక్షాలేం లేవు. అగ్రహారం మూడుమైళ్ళు.

"నడవగలవురా?"

రవి వుత్సాహపడ్డాడు!

రిక్షా కోసం ఎదురు చూసే కంటే బయలుదేరడం మంచిది. తొందరగా యింటికి చేరుకోవచ్చును. అవధానికి తండ్రి ఎలా వున్నాడోనని ఖంగారుగా వుంది.

వేకువ. ఓ వైపున పంట కాలువ, రెండవ వైపున చేలు, మధ్యన కొత్త తారు రోడ్డు, చేల వెనుక కొబ్బరి తోపుల నుంచి అరుణోదయం. పక్షులు రివ్వు రివ్వున ఎగిరిపోతున్నాయి. కాలువలో రహదారి పడవ శబ్దం చేస్తూ పోతోంది.

రవికి పన్నెండేళ్ళు. నడవడం కష్టంగానే వుంది. అయినా అతడికి వూహ వచ్చాక యిదే తొలి ప్రయాణం. అంచేత సరదాగా వుంది.

చెరువు... దానికి ఆనుకున్న పెంకుటిళ్ళ సముదాయం దూరానికి కనిపిస్తున్నాయి, తెలుసున్న ముఖాలు పలకరిస్తున్నాయి.

శివాలయంపక్కన పెంకుటిల్లు. ఎదురుగా రెండు కొబ్బరిచెట్లు వున్నాయి, తండ్రిని ఎలాంటి స్థితిలో చూడాలోనని బెంగ.

శాంత ముంగిలిలో ముగ్గు వేస్తోంది.

"ఎలా వుందమ్మా?"

బావగార్ని చూసి పయిట నిండుగా కప్పుకుంది. "రాత్రి జ్వరం తగ్గింది. నిద్ర పోయారు ఆయనకి మిమ్మల్ని చూడాలని వుంది. వైర్ యిమ్మన్నారు. ఖంగారుపడతారన్నా వినలేదు!"

అవధానికి అలసట తగ్గినట్లనిపించింది.

"దుర్గా! పెదనాన్నగారికి నీళ్ళు తీసుకురా!"

ఇద్దరూ మండువాలోకి వచ్చారు. రామదీక్షితులు మంచంపై పడివున్నాడు, ఎనభై దగ్గరగా వుంటాయి.

మండువా అవతలి వైపున భట్టుమూర్తి సంధ్యా వందనం చేస్తున్నాడు.

"ఎలావుంది నాన్నా?" తండ్రి దగ్గరకి వెళ్ళారు.

భట్టుమూర్తి వేగంగా ముగించి అన్నగారి దగ్గరకి వచ్చాడు. తండ్రి అనారోగ్యం గురించి చెప్పసాగేడు!

"మొఖం కడుక్కోనీయండి. కాఫీ తాగి స్థిమిత పడతారు ... ఏరా నాన్నా రవీ ... సిగ్గా" అంటూ కాంత వాడ్ని లోపలికి తీసుకెళ్ళింది.

అవధాని కాఫీ త్రాగుతూండగా భట్టుమూర్తి సైకిలు దింపాడు. విబూది రేఖలు దిద్ది, దర్భలు చేతిలో పట్టుకుని "నేను వూర్లోకి వెళ్ళివస్తానన్నయ్యా!" అన్నాడు

"డాక్టరు వస్తాడు కదా!"

"నేను పంపిస్తాను!"

రెండ్రోజులు గడిచాయి. రామదీక్షితులు పత్యం తిన్నాడు. అవధాని వెళ్ళిపోదామను కున్నాడు. తండ్రి వెళ నివ్వలేదు. సెలవు వుంది కదాని ఆగిపోయాడు అవధాని.

భట్టుమూర్తికి మగపిల్లలు లేరు. ఇద్దరూ ఆడపిల్లలే! కాని కలుపుగోరు పిల్లలు! 'అన్నయ్యా' అంటూ రవిని ఒక్క క్షణం వదిలేవారు కారు! రవికీ పల్లెజీవితం వింతో సరదాగా వుంది—పైగా దేవీనవరాత్రుల రోజులు! వూరంతా పందిర్లతో హడావిడిగా వుంది. పిల్లలంతా అక్కడే వుంటున్నారు!

రవికి వింతో హాయిగా వుంది. చదువు లేదు. సరదాగా గడిచిపోతోంది! కాంత అన్నీ కొసిరి కొసిరి తినిపిస్తుంది. దుర్గ, మనోరమ ప్రాణం పెట్టేవారు. వాళ్ళకి పట్నం కబుర్లు చెప్పేవాడు. వాళ్ళు రాజకుమారుల కథలు చెప్పేవారు.

రవికోరోజు క్షణంలా గడిచిపోతోంది.

అవధానికి మాత్రం రంపపు కోతలా వుంది. ఇరుకుగా వుంది. పైకి నవ్వుతున్నా అది దొంగ నవ్వు!

అతడిలో అలజడి బయలుదేరింది, అసంతృప్తి బయలుదేరింది! ఉలిక్కిపడు తున్నాడు!

ఇదంతా తన దవుమ. చెయ్యిజారిపోయింది నిజం, దానికి ఎవరో కారణం కాదు. స్వయంకృతం!

అయిదవతరగతి ప్యాసవగానే తండ్రి వేదం చెబుతానన్నాడు. తను ఇంగ్లీషు బడిలో చేరతానన్నాడు. తల్లి సపోర్టు!

"కులవృత్తి పాడికుండ లాంటిదిరా! తరతరాలుగా పౌరోహిత్యం మనకి ఆచారంగా వస్తున్నది దిన్ని వదిలి మరొ దానికి ప్రాకులాడటం నేలవిడిచి సాము చేయడమే!" తండ్రి ఎంతగానో చెప్పాడు!

పౌరోహిత్యం! తనకి వెగటుగా వుంది. గుండుపిలక, ఇంటింటికి తిరగాలి! ఏముందీ పలెలో? చదువుకుంటే పట్నంలో వుద్యోగం చెయ్యొచ్చు!

తల్లి తనకి సపోర్టు!

"మీరు వెలగపెడుతున్నారుగా! చాలు! వాడ్ని చదువుకోనీయండి. వాడు మీలాగే ఎందుకు తయారవ్వాలి?"

ఫలితంగా బడిలో చేరాడు. యస్సెల్సీ తప్పాడు. తండ్రి మరల చెప్పాడు "పౌరోహిత్యం నేర్చుకోరా?"

> **జరిమానా చెల్లించిన జడ్జి!**
>
> కోర్టులో ముద్దాయికి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పిన జడ్జి తానే ఆ జరిమానాను చెల్లించిన సంఘటన పశ్చిమ జర్మనీలో జరిగింది. ఆదేశంలో వెస్ ఫారియా రాష్ట్రంలో ఎడిర్ బాన్ పట్టణంలో 55 సంవత్సరాల వయసు గల ఒక నిరుద్యోగిని కోర్టులో హాజరు పరిచారు. తాగిన మైకంలో యునిఫాం దొంగిలించినట్లు అతనిపై అభియోగం మోపారు. ఫిర్యాదును నిరూపించడంతో సదరు కోర్టువారు అతనికి పది జర్మను మార్కులు జరిమానాను విధించారు కానీ నేరస్థుడు నిరుద్యోగి. అతనివద్ద చిల్లిగవ్వ లేకపోవడంతో ఆ జడ్జిగారు ఆ జరిమానాను తానే చెల్లించి అతడిని విడుదల చేయించారు.

నాగరికత కొంత తెల్సింది అప్పటికి — "తద్దినాలు పెట్టిస్తూ కాలక్షేపం చెయ్యలేను. అది నాకు చాల అవమానం."

ఎలాగో మళ్ళీకట్టి ప్యాసయ్యాడు — కాలేజీలో చేరాడు డిగ్రీ వచ్చింది. లంచాలు పోస్తే గుమస్తా గిరి వచ్చింది.

ఏనుగు ఎక్కినట్లు ఫీలయ్యాడు. తల్లిని కాపురం పెట్టుకున్నాక తన దగ్గరకి తీసు కెళదామనుకున్నాడు. ఆమె భవబంధాలు త్రెంచుకుంది!

తమ్ముడు నాన్న మాట విన్నాడు, పౌరోహిత్యం నేర్చుకున్నాడు. నాన్న మూల పడగానే వాడందుకున్నాడు.

వెలిగిపోతున్నాడు! ఆ చుట్టు ప్రక్కలకి భట్టుమూర్తే శుభాశుభాలకి దిక్కు! ఉద్యోగాల వలలో బ్రాహ్మణులు వలస పోయారు!

భట్టుమూర్తిది విత్యసంపాదన, పైగా తీయ తీయగా మాట్లాడతాడు! డబ్బే కాదు, పాలు, కూరలు, బియ్యం వగైరా ఉచితంగానే వస్తాయి. దీనికి సాయం కొబ్బరి వ్యాపారం చేస్తున్నాడు.

భార్యమెడలో బంగారం, ట్రాన్సిస్టరుంది, రిక్కా వుంది, గ్యాస్ వుంది, ఫ్యాన్లున్నాయి! సనాతన వృత్తిలో అధునాతనంగా వుంటు న్నాడు. ఇంటా బయట ఎంత గౌరవం!

మరితను?

ఈ బురద నుంచి బయట పడాలను కున్నాడు. పడ్డాడు అగాధంలో! తన జీవితం ఏమిటి? ఆదేమిచ్చింది ప్రతిఫలం?

రెండొందల చీకటి కొట్టులో కాపురం. లేవగానే పాలకీ, కూరలకీ పరుగెత్తడం, రేషను క్యూలు, సిటీబుస్సు అందుకుని ఆఫీసు, సాయంత్రం తోటకూర కాడలా యింటికి రావడం. జీతం తప్ప మరో ఆదాయం లేదు. పెరుగుతున్న ధరలకి సమాధానం చెప్పలేదు.

ఆదాయం పెంచుకోలేక ఖర్చు తగ్గించు కోవడం, రాజీపడి పోవడం!

యాంత్రిక జీవితం, భవితవ్యంపై భరోసా లేదు. రోజు గడిస్తే చాలన్న తపన! ఎవర్నో మోసం చేసుకోవడం కాదు, తమని తాము మోసం చేసుకోవడం?

ఎన్నాళ్ళు యిలా?

తను తప్పు చేశాడు. అది రుజువు అయింది. తను సవరించుకోలేడు. కాలం వెనక్కిరాదు. రాలేదు. రాబోదు.

కాని ...?

తను వదిలినదాన్ని రవి అందుకుంటే?

రవిని పిలిచాడు. "ఇక్కడుంటావురా నాన్నా" ఆప్యాయం అడిగాడు.

తండ్రి ఎప్పుడు బట్టలు సర్దుకో మంటాడోనని వాడు భయపడుతున్నాడు. ఇది విని ఎగిరి గంతేశాడు.

"మరి సంస్కృతం, మంత్రాలు నేర్చుకోవాలి!"

"గుళ్ళో విన్నాను నాన్నా! చిన్నాన్నని నేర్పమన్నాను. "మీ నాన్నని అడుగు. వుంచితే అలాగే నేర్పుతాను" అన్నాడు.

మధ్యాన్నం తండ్రి మంచం దగ్గర కూర్చుని "రవికి వేదం నేర్పించాలని వుంది నాన్నా" అన్నాడు.

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్, టవల్స్
కార్ సీట్ కవర్స్
ఆకర్షణీయమైన రంగులలో
అసంఖ్యాకమైన డిజైన్లలో
లభించును.

PHONE: 73708
డెకార్స
V.H.R. కాంప్లెక్స్
బీసెంట్ రోడ్
విజయవాడ-2.

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.


300 METHODS TO MAKE MONEY అన్న మా పుస్తకం విడుదల మూడవ వార్షికోత్సవం సందర్భంగా రు 10,000/- విలువగల బహుమతులను గెలుచుకోండి.

"మీ అభిమాన సినీతారను ఎంపిక చేయండి" అన్న పోటీలో పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోండి

ప్రథమ బహుమతి : రు 2,000 లేదా టి.వి.
రెండవ బహుమతి : టేప్‌రికార్డర్ లేదా రు 1,000
మూడవ బహుమతి : ట్రాన్సిస్టర్ లేదా మిక్సీ లేదా చేతి గడియారం ధరలో సగం

విక్రయాలను ప్రోత్సహించే కార్యక్రమం యిది. సభ్యత్వాన్ని పెంచటమే ఈ ప్రకటన ఉద్దేశం.

మీరు చేయవలసినది :
ప్రక్కనిచ్చిన, సంఖ్యలతో కూడిన ఫోటోలలో అత్యంత ప్రజాదరణగల హీరోను ఎంపిక చేసుకుని 1వ, 2వ, 3వ స్థానాలను నిర్దేశించండి. ఇదే మాదిరిగా స్త్రీ తారలను కూడా ఎంపిక చేయండి




నిబంధనలు :
ఒక కుటుంబంవారు ఒకే ఒక ఎంట్రీని పంపుకోవాలి. ఎంట్రీని తెల్లకాగితం మీదగాని లేదా పోస్ట్ కార్డు మీదగాని పంపుకోవచ్చు. మీరు చేసిన మంచి సూచనలకు బహుమతులు లభిస్తాయి. ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపొందినవారికి తెలియజేస్తాము. మేనేజ్‌మెంట్‌వారిదే అంతిమ నిర్ణయం. 15 దినాలలో మీ ఎంట్రీని పంపుకోండి. మీ చిరునామా ఇంగ్లీషులోగాని లేదా హిందీలోగాని వ్రాయండి

**KING TRADERS,**
10315 Eastpark Road, Karol Bagh, NEW DELHI-5.

## ఆగుదాం...

"నీకూ జ్ఞానం వచ్చిందిరా పెద్దబ్బాయ్! అలాగే... అలాగే" ముసలాయన ముఖం వెలిగిపోయింది.

తమ్ముడు ప్రక్కనే వున్నాడు, 'రవిని వుంచుతాను' అంటే "నువ్వు వేరే చెప్పాలా అన్నయ్యా! రవీ నాకు కొడుకే నాలుగూ నేర్పుతాను!"

శాంత పరేషరి, మగబిడ్డ ముద్దు తీరబోతోంది. దుర్గ, మనోరమ 'అన్నయ్య వెళ్ళడు' అనుకుని సంబర పడ్డారు.

అవధాని హైదరాబాదు ప్రయాణమయ్యాడు. రామదీక్షితులు పిలిచి "మీ ఆవిడ ఒప్పుకుంటుందిరా?" సందేహంగా అడిగాడు.

"నేను చెబుతాను..."

వర్షం! పార్కు నుంచి తడుస్తూ యింటికి వచ్చాడు – విమల ముభావంగా అన్నానికి పిలిచింది.

"నువ్వు మాట్లాడేదాకా భోంచెయ్యను." కోపంగా అన్నాడు!

"నేను ఎప్పుడు మాటాడలేదు?"

"రవిని దింపినప్పటి నుంచి నువ్వు మారిపోయావు. నేను అంత కానిపని ఏం చేశాను? పౌరోహిత్యం సిగ్గుమాలిన పని కాదు. మా వాడు రెండు చేతులా సంపాదిస్తున్నాడు? ఉద్యోగం చేసి మనం అంతకంటె ఏం వెలగబెడుతున్నాం?"

విమల మాటాడలేదు.

"నీ కొడుకు ఏదో పెద్ద వుద్యోగి కావాలనీ నీ తపన. అందరూ డాక్టర్లు, కలక్టర్లు కాలేరు. సంతృప్తి హోదానిబట్టి రాదు. సంఘంలో ఎవరి పాత్ర వారిది. పెద్ద యంత్రంలోనైనా చిన్న నుర జారితే, పనికి రాదు.

మన పరిస్థితినిబట్టి రవికి పెద్ద చదువులు ఎలాగూ చెప్పించలేం. వాడ్ని అలాగయినా బాగుపడనీ; ఇప్పుడు మనం నాగేశాన్ని కాస్త ముందుకు చదివించవచ్చు. ఏమంటావు?"

విమలలో శ్రావణ మేఘాలు తొలిగినై!

"ఒకసారి రవిని చూసి వస్తావండీ, వాడి బట్టలు కూడ యిక్కడే వుండిపోయాయి!" తల్లి తనం విగిసిపడింది.

"కోపం పోయిందా?"

విమలని ఒళ్ళోకి తీసుకున్నాడు.